19వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 17 జూన్ 2025 పేజీలు : 8

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**-జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా -2లో

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- రైతులకు రైతు భరోసా ఎప్పుడు అందిస్తారు...?
- అర్హులైన రైతులందరికి రైతు భరోసా ఇవ్వాలి
- తమను ఎంతా వేధించిన ఎదుర్కొని నిలబడుతాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రైతులకు రైతు భరోసా ఎప్పుడు అందిస్తారో చెప్పాలని, అర్హులైన రైతులందరికి రైతు భరోసా ఇవ్వాలనితమను ఎంతా వేధించిన ఎదుర్కొని నిలబడుతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నవదుర్గ ఆలయ రెండో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక మహిళలతో కలిసి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుంకుమ పూజలో పాల్గొన్నారు. వారికి ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకగా, ఎమ్మెల్సీ కవిత ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎంపీ దామోదర్ రావు తన ఎంపీ లాడ్స్ నుంచి రూ.90 లక్షలు ఆలయ అభివృద్ధి కోసం ఇచ్చారని, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ మరో రూ.10 లక్షలు ఇచ్చారని గుర్తు చేశారు.వానాకాలం పంట సీజన్ మొదలైందని, రైతులు రైతు భరోసా సాయం కోసం ఎదురుచేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకసారి మాత్రమేరైతు భరోసా ఇచ్చిందని, అది కూడా 60 శాతం మంది రైతులకే ఇచ్చిందని, మిగిలిన 40 శాతం మందికి ఎప్పుడు రైతు భరోసా ఇస్తారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. గత యాసంగిలో ఇచ్చినట్టు మూడు ఎకరాల భూమి ఉన్న రైతులకే భరోసా ఇస్తారా లేక రైతులందరికీ ఇస్తారా అనే దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు, ప్రజలకి ఎన్నో హామీలిచ్చి అందరిని మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, రైతు భరోసా సహా అన్ని హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పెన్షన్లు పెంచలేదని, మహిళలకు రూ.2,500 ఇవ్వలేదని ఇలా అన్ని హామీలను కాంగ్రెస్ ఎగవేసిందని ఏద్దేవా చేశారు.హామీల అమలు పై, సర్కారు చేస్తోన్న అక్రమాలపై ప్రశ్నిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావులకు నోటీసులు ఇచ్చి ఈ ప్రభుత్వం వేధింపులకు గురి చేస్తోందన్నారు. మొన్ననే కాళేశ్వరం -2లో

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలనన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 59 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు అండగా
## ముఖ్యమంత్రి సహాయ నిధి

- ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది
- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 16 :** కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు తెలిపారు కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోనీ కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు లు విచ్చేసి 13 లక్షల 60 వేల 500 రూపాయల విలువ గల 34 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను -2లో

# ఈనెల 18న జగిత్యాలలో టీడబ్ల్యూజేఎఫ్ మహాసభలు

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఆహ్వానించిన నేతలు**



**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (16) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా 3వ మహాసభలు ఈనెల 18న జరుగును న్నాయని జగిత్యాల జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ సమన్వయ కమిటీ సభ్యులు తెలిపారు .ఈ మేరకు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డిని జగిత్యాలలోని ఆయన నివాసంలో నాయకులు సోమవారం కలిసి మహాసభలో పాల్గొనాలని ఆహ్వానపత్రికను అందించారు.రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు, జగిత్యాల జిల్లాలోని సభ్యులు పాల్గొంటారని వారు జీవన్ రెడ్డి కి వివరించారు.అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జగిత్యాల మాజీ మున్సిపల్ ఛైర్మన్లు తాటిపర్తి విజయలక్ష్మి, గిరి నాగభూషణం, భోగ శ్రావణి,ఆడువాల జ్యోతిలను మహాసభల కు ఆహ్వానిస్తామని టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు.దేవిశ్రీ గార్డెన్లో బుధవారం ఉదయం 11 గంటలకు మహాసభ ప్రారంభమవుతుందని ప్రాథమిక సభ్యులు సకాలంలో హాజరు కావాలని జిల్లాపూర్వ అధ్యక్షులు ఎన్. జైపాల్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు ధ్యావర సంజీవ రాజు, ఎన్నం కిషన్ రెడ్డి, ఆముద లింగారెడ్డి, రేణికుంట శ్రీనివాస్, రాగం రమేష్ లు కోరారు.

### శరవేగంగా సాగుతున్న

# గంగాపూర్ నుండి బుగ్గారం రోడ్డు పనులు

**-రోడ్డు పనులు పూర్తిచేయాలని అధికారులకు మంత్రి అడ్లూరి ఆదేశాలు**
**-పనులను పరిశీలించిన బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్**



**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (16) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గంగాపూర్ - బుగ్గారం రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేసి రోడ్డును వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను అదేశించిన మీదట సోమవారం రోడ్డు పనులను పరిశీలించామని సుభాష్ అన్నారు.ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ ఇట్టి రోడ్డు పనికోసం గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో రెండు శిలాఫలకాలు పెట్టి పనులు చేయలేక వదిలేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక దృష్టి పెట్టి గంగాపూర్ నుంచి బుగ్గారం రోడ్డు పనులు త్వరగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు, కంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేయడంతో పనులను వెంటనే ప్రారంభించి వేగంగా రోడ్డు పనులు కొనసాగిస్తున్నారని వివరించారు.అతిత్వరలో గంగాపూర్ - బుగ్గారం రోడ్డు పనులు పూర్తి చేయడమే కాకుండా బుగ్గారం మండలంలోని ప్రభుత్వ భవనాల నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులన్ని త్వరగా పూర్తి చేస్తామని సుభాష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్,మాజీ సర్పంచులు తాండ్ర సత్య నారాయణ రావు, కొండపల్లి సంతోష్ రావు,నాయకులు ఉరిమెట్ల సంతోష్, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### భోధనాభ్యసన సామాగ్రి

# ఉపాధ్యాయుల బోధనను సులభతరం చేస్తాయి

**-ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (16) :** భోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల బోధనను సులభతరం చేస్తాయని ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోనీ కోమటి కోండాపూర్ గ్రామంలోనీమండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా యఫ్ ఎల్ ఎన్ -ఎల్ ఐ పి దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తయారుచేసిన భోధనాభ్యసన సామాగ్రి(టి ఎల్ ఎం), వివిధ తరగతులలో ఆశించిన అభ్యసన ఫలితాల చార్టులు ప్రదర్శించి,వీటి గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి ప్రదర్శన విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు భోధనాభ్యసన సామాగ్రి ఉపాధ్యాయుల భోదన సులభతరం చెయ్యడమే కాకుండా,టిఎల్ ఎం ద్వారా భోదిస్తే విద్యార్థులు బడి పట్ల ఆకర్షితులై హాజరు శాతం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులచే గత సంవత్సరం వారు చదివిన కథలు, పాఠ్య పుస్తకాలు చదివించి బాగా చదివిన వారికి నేను బాగా చదువగలను అనే గుర్తింపు బ్యాడ్జ్ తో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ రాధిక, ఉపాధ్యాయులు సుధారాణి, విశాల్, నర్మదా, రాసూరి రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతా : పెగడపల్లి ఎస్సై కిరణ్




**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (16) :** శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతానని జగిత్యాల జిల్లా పెగడపల్లి ఎస్సై కిరణ్ అన్నారు. జగిత్యాల టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఏలూరి కిరణ్ పెగడపల్లి కీ బదిలీపై వచ్చి శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడంలో ముందుంటా నని, దీనికి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు.మైనర్లు బైక్స్ నడపొద్దని,మద్యం తాగి, త్రిపుల్రైడ్స్ వాహనాలు నడుప వద్దన్నారు.శాంతికి భంగం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై కిరణ్ హెచ్చరించారు.యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.

## ఆలయ కమిటి నూతన కార్యవర్గం ఏర్పాటు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో సోమవారం నుతన అలయ కమిటి ఎర్పాటు జరిగింది. 16 కుల సంఘాల పెద్దమనిషులు లతో కుడిన నుతన కమిటీ ఎర్పాటు జరిగింది. అలయకమిటీ చైర్మన్ గా నాంపల్లి వెంకటాద్రి, ఉపాధ్యక్షుడి గా బస పెద్దోల మల్లేష్ ,కోశాధికారి గా నలిమేల రాజేందర్,రైటర్ గా రెడ్డవేన లక్ష్మీ నర్సయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు గా కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కుమ్మరిపెల్లీ నరేష్, అల్లకోండ కిషన్, అకు రాజశేఖర్,బర్కం రాజ గంగారాం,సుద్దాల రెడ్డి, అకు చిన్న రాజం,మైలరపు గంగారాం,గుగ్గవత్ రాజేందర్, మంగ్గారపు వినోద్ లు ఉన్నారు. కమిటీ ఎర్పాటు అనతరం అతి పురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. నుతన కమిటీ సభ్యులు లకు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు ఆశీర్వచనం అందజేశారు. నుతన అలయ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇబ్రహీంపట్నంలో ప్రజావాణి



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో రెవెన్యూ సీనియర్అసి మంగ్యానాయక్, ఎపియం శంకర్, కంప్యూటర్ అపరేటర్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభం





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జూన్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని గోదూర్, వర్షకొండ, ఇబ్రహీంపట్నం రైతు వేదికలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2025 వానకాలం సీజన్ రైతు భరోసా పథకం ప్రారంభోత్సవం మరియు 1031 రైతు వేదికకి కేటాయించిన నూతన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ప్రారంభోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం రైతువేదిక జిల్లా డిఆర్ డిఓ రఘువరన్ పాల్గొని రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రత్యక్ష వీక్షణం చేసారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్, ఎంపీడీవో సాంబరి చంద్రశేఖర్ గారు, ఏఈఓలు వినోద్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ,ఎపియం శంకర్ రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సును వినియోగించుకోవాలి

**-ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (16) :** భూ భారతి సదస్సు ను వినియెగించుకోవాలని,సమస్యల పరిష్కారానికి భూ భారతి సదస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తుందని భూ సమస్యలు ఉంటే భూభారతి రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకోవాలని జగిత్యాల ఇబ్రహీంపట్నం మండల తాహసిల్దార్ వరప్రసాద్ అన్నారు.సోమవారం మండలంలోని తిమ్మపూర్,కోజన్ కోత్తుర్ గ్రామాల్లో రెండు బృందాలుగా తహసీ ల్దార్ వరప్రసాద్,డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్‌లు భూ బారతి సదస్సు నిర్వ హించారు.ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతు మండల రైతులు ఎదైన భూ సమస్య ఉంటే గ్రామల వారిగా నిర్వహిస్తున్న భుభారతి సధస్సులలో దరకాస్తు చేసి రసీదు తీసుకోవాలని, సమస్యలు ఉన్న భూముల దరకాస్తులు పరిశీలించి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.రైతులు నుండి పలు దరకాస్తులు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేంధర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీయం

**- ప్రెస్ క్లబ్ సభ్యులకు ఇన్సూరెన్స్ పాలసీ బాండ్ లు అందజేత**

**- బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు**

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూన్ 16 :**

జర్నలిస్టుల భద్రత కొరకు ఇన్సూరెన్స్ చేయించడం అభినందనీ యం అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఇన్సూరెన్స్ పాలసీలు చేయించగా ఆ పాలసీ బాండ్లను సోమవారం రోజు డాక్టర్ రఘు చేతుల మీదుగా జర్నలిస్టులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ ....జర్నలిస్టుల భద్రత కొరకే ప్రెస్ క్లబ్ సభ్యులందరికీ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించడం ఎంతో అభినందనీయం అని, ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానకర్తలుగా ఉన్న విలేకరులకు ప్రభుత్వం ద్వారా కూడా అందవలసిన సహాయ సహకారాల కోసం నేనెప్పుడూ పాటు పడుతా అని డాక్టర్ రఘు అన్నారు.ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్అజీమ్ ఉపాధ్యక్షులు



జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, అఫ్రోజ్, బాశెట్టి హరీష్ విజయసాగర్, సభ్యులు ఆదిల్ పాషా, ఆగ సురేష్,ఏసవేని గణేష్ ,ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంపై పూర్తి విచారణ చేపట్టాలి

**-మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి**

**-బిజెపి రాష్ట్ర నాయకులు డా .చిట్నేని రఘు**

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూన్ 16 :** కోరుట్ల పట్టణంలో జరిగిన



విద్యుత్ ఘాతంపై పూర్తి విచారణ చేపట్టాలనీ,మరణించిన వారి కుటుంబా లకు 10లక్షలు ఎక్స్రేసియా చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు అన్నారు.డాక్టర్ రఘు మాట్లాడు తూ కోరుట్ల పట్టణం మెట్పల్లిరోడ్‌లో గల బాలాజీ వినాయక విగ్రహాల తయా రీ కేంద్రంలో ఆదివారం విగ్రహాలను ఒక చోట నుంచి మరొక చోటికి తరలి స్తుండగా33 కెవి విద్యుత్ వైర్లు తాకడం తో ప్రమాదం సంభవించగా విద్యుత్ ఘాతంతో మరణించిన వారి కుటుం బాలకు ప్రభుత్వం తరఫున ఐదు లక్షల రూపాయల ఎక్స్రేసియా చెల్లించడం కాకుండా విద్యుత్ ఘాతం ఏ విధంగా జరిగింది అనేది పూర్తిగా విచారణ చేసి మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకు లు డాక్టర్ చిట్నేని రఘు డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత

**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 16 :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్యకు ప్రాధాన్యత కల్పిస్తున్నామని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు చిలుముల లావణ్య లక్ష్మణ్ అన్నారు. సోమవారం ధర్మపురి మండలంలోని కమలాపూర్ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో మెరుగైన విద్య నాణ్యత ప్రమాణాలను



మెరుగుపరచలన్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగానే ప్రముఖ ఎన్‌జీవో సంస్థలతో రాష్ట్ర విద్యాశాఖ ఎంఓయూలు కుదుర్చుకొని త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందబోతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడం కొరకు మనమందరం బడి ఈడు వయస్సు కలిగిన వారిని బడిలో చేర్పించే కార్యక్రమంలో భాగస్వాములం కావాలని కోరారు. ప్రజా ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులను ,పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం తో పాటు మధ్యాహ్న భోజన పథకంలో వారానికి మూడు సార్లు గ్రుడ్లు,రాగి జావా లాంటి సదుపాయాలను ప్రతి ఒక్కరు వినియో గించుకావాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్, ఉపాధ్యాయ బృందం మ్యాన పవన్ కుమార్,ఆసిఫ్,సూర్య తేజ మహిళా సంఘ ప్రతినిథులు ఉయ్యాల రజిత,గంగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమం



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి ,జూన్ 16 :** మండలం వెల్లుల్ల గ్రామంలో (రైతు నేస్తం కార్యక్రమం) రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధాన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మరియు వ్యవసాయ అధికారిని దీపిక, ఏ ఎం సి డైరెక్టర్ సంగు గంగాధర్,మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బుదిన్ పాషా రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం

**-సీఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 16 :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1031 రైతువేదికలకు అనుసంధానం చేసిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం రైతులతో మాట్లాడారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రైతులు రైతువేదికలో ఈ వీడియో కాన్ఫరెన్స్ పాల్గొని సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. రైతుల సంక్షేమమేధ్యేయంగా ప్రభుత్వంపనిచేస్తుందని, రైతుల భూసమస్యలపరిష్కారంకోసం అన్నిరకాల చర్యలు చేపడుతు న్నట్లు సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తెలిపారు.భూ భారతి, రైతుభరోసా, వర్షాకాల పంటల సాగు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సీఎం రేవంత్ రెడ్డి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానికప్రజాప్రతి నిధులు,సంబంధిత అధికారు లు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## నిత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో జ్ఞాన యజ్ఞం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, జూన్ 16 :** మెట్ పల్లి పట్టణంలోని నిత్యసాయి ట్రస్టు చైర్మన్ డా.చీట్నేని రఘు ఆధ్వర్యంలో జ్ఞాన యజ్ఞంలో భాగంగా 14 రోజుల హనుమాన్ చాలీసాపై వ్యాఖ్యానం కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిలమందుల చత్రపతి హనుమాన్ చాలీసాపై వ్యాఖ్యానంలో మాట్లాడుతూ హనుమాన్ చాలీసా పారాయణం వల్ల మానసిక శాంతి లభిస్తుందని, అన్ని రకాల బాధలు తొలగిపోతాయన్నారు. మెట్పల్లి పట్టణ ప్రజలు హనుమాన్ చాలీసాపై వ్యాఖ్యానంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి భాస్కర్, మహాజన్ హరీష్, రమేష్, వెంకటేష్, నరేందర్ రెడ్డి, శివ, ప్రవీణ్, భక్తులు పాల్గొన్నారు.

## రేపు స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థుల ఎంపిక

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 16 :** జగిత్యాల పట్టణంలోని స్థానిక స్వామి వివేకానంద మినీ స్టేడియంలో బుధవారం స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జగిత్యాల అర్బన్, రూరల్ మండల విద్యాధికారులు చంద్రకళ. గాయత్రిలు ఒ ప్రకటనలో తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఆధార్ కార్డు. 5 పాస్పోర్టుసైజు ఫోటోలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, బోనఫైడ్, జనన ధృవీకరణ ప్రతంలో హజరు కావాలని ప్రకటనలో తెలిపారు.

# మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**
**-తన జన్మదిన సందర్భంగా ఉదారతను చాటిన ఎం.ఏ మతీన్**
**-400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, జూన్ 16 :** నగరంలో తరచూ ఏదో ఒక సందర్భంలో కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవ చేస్తున్న మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు అన్నారు. ఆదివారం నగరంలోని శాస్త్రి రోడ్ లో మథిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ జన్మదినం సందర్భంగా 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్ళ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. నగరంలోని 46వ డివిజన్ కు చెందిన సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ తన జన్మదినం సందర్భంగా ఔదార్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన దృష్ట్యా పేద విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ లను పంపిణీ చేసి ఉదారతను చాటడం హర్షించదగ్గ విషయం అన్నారు. కోవిడ్ 19 లో 615కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరుకులను అందించారని గుర్తు చేశారు. కోవిడిలో మృతి చెందిన వారి అంతక్రియలను సైతం నిర్వహించారన్నారు. కుల మతాలకతీతంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, ఫుడ్ ఫర్ హంగర్ కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం 250 మందికి సరిపడా అంగడిలో ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గోల్డెన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంఏ మతినున్న హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 3,500 లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ సిస్టంను విరాళంగా ఇచ్చారని చెప్పారు. రెగ్యులర్గా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు. మృత్యువుతో పోరాడే రోగులకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ను సైతం అందుబాటులోకి తెచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా మానవసేవయే మాధవసేవ పరమావధిగా శ్రీరామనవమి సందర్భంగా అన్నదానం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రంజాన్ మాసంలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి క్రీడలను సైతం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. పైన పేర్కొన్న కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కిసాన్ నగర్ లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటారు. మానవాళికి నిదర్శంగా నిలిచిన బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో తరిస్తున్న ఎంఏ మతిన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్ది వేణు, తాళ్లపల్లి హరికుమార్ గౌడ్, నగునూరి వేణు, మంద విజయ్, డాక్టర్ అస్మత్, మాడిశెట్టి రాము, తాళ్లపల్లి చిన్న, కీర్తి శ్రీను, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, మొహసీన్, అహ్మద్, గోటికార్ ప్రకాశ్, పోలోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**-జిల్లా అధ్యక్షులుగా మల్లావర్జుల వంశీ**
**-జిల్లా కార్యదర్శిగా నారాయణదాసు. అశోక్**



**చురకలు ప్రతినిధి కమాన్ జూన్ 16 :** టియుడబ్ల్యుజె పెద్దపల్లి జిల్లా ఎన్నికలు నిర్వహించారు. శనివారం నామినేషన్ల స్వీకరణ చేపట్టారు. వివిధ పదవులకు అనేక మంది నామినేషన్లు దాఖలు చెందిన సీనియర్ల చొరవతో ప్రతీ పోస్టుకు విరమణ అనంతరం ఒక్కొక్క నామినేషన్ మాత్రమే మిగిలి నట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్ ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్ని కల అధికారి ప్రకటించారు. అధ్యక్షులు గా మల్లావర్జుల వంశీ (గోదావరిఖని), ఉపాధ్యక్షులుగా సాదుల సుగుణాకర్, కొమరోజు చంద్రమోహన్, ఆరెల్లి మల్లేష్,పొన్నం శ్రీనివాస్ గౌడ్, బాలే శివప్రసాద్,కార్యదర్శిగా నారాయణ దాసు.అశోక్, సహాయ కార్యదర్శులుగా గడ్డం రవీందర్, ముత్యాల నరసయ్య, జబ్బార్ ఖాన్ జ్యోతుల ప్రవీణ్, బైరం సతీష్ కుమార్, ఎండీ గౌస్ పాషా, కోశాధికారి తగరం రాజయ్య, ఈసి మెంబర్లుగా ఆకుల రమేష్, తిరుమల సురేష్,కొలిపాక మనోహర్ రెడ్డి, గాదే బాలయ్య, దేవర వేణి శ్రీధర్,మల్యాల రమేష్ గౌడ్, గసికంటి రవీందర్, తాళ్ల రమేష్, లక్కాకుల నాగరాజు, సిహెచ్. కిరణ్ కుమార్, వర్స శ్రీనివాస్, మంతెన రమేష్,బాషు మియా, మామిడి సత్యనారాయణ, కన్నం చంద్రమౌళి, ఎలువాక కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎలగందుల రవీందర్, సహాయ ఎన్నికల అధికారి గుడ్ల శ్రీనివాస్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికన జిల్లా కమిటీ ప్రతినిధులను పలువురు జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. దాడుల వ్యతిరేక కమిటీ జిల్లా కన్వీనర్ గా చింతకింది చంద్రమొగిలి నియామకమయ్యారు.

# గంజాయి పట్టివేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 16 :** ఆదివారం సాయంత్రం తనిఖీల్లో భాగంగా కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేసిన సమయంలో ముగ్గురు వ్యక్తులు కే.టి.యం బైక్ మీద కరీంనగర్ వస్తుండగా బైక్ ని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద గల బ్యాగులో గంజాయి లభించినది. వారి వద్ద ఐదు కేజీలు గంజాయి స్వాధీనం పరుచు కోవడం జరిగింది. సోమవారం రోజున సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ శ్రీకాంత్ గౌడ్ నిందితులను రిమాండ్ చేయడం జరిగినది.

**నిందితుల వివరములు**

1) గొంటి నగేష్ @ బన్నీ s/o కొమురయ్య, 19 సంవత్సరములు, r/o నాగయ్య పల్లి గ్రామం, వేములవాడ మండలం

2) చెప్యాల సాత్విక్ @ సన్నీ s/o స్వామి, 19 సంవత్సరములు, r/o మట్టిమల్ల గ్రామం, కోనరావుపేట మండలం

3) కుత్తడి భరత్ @ చింటూ s/o మల్లేశం, 19 సంవత్సరములు, r/o అర్బన్ కాలనీ, వేములవాడ

పై ముగ్గురు నిందితులు గంజాయి తాగడుకి అలవాటు పడినారు. అయితే గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో వీరు ముగ్గురు 4 రోజుల క్రితం టు వీలర్ మీద ఒడిస్సాకి వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని తిరిగి వస్తున్న క్రమంలో కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద పట్టుకోవడం జరిగింది. వీరి వద్ద నుంచి ఐదు కేజీల గంజాయి మరియు కే.టి.యం బైక్, మరియు ఒక మొబైల్ స్వాధీనం పరుచుకుని అరెస్టు చేసి రిమాండ్ చెయ్యడం జరిగింది.

## మంత్రి అడ్లూరిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 16 :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకోడానికి వచ్చిన సందర్భంగా మంత్రివర్యులు వడ్లూరి లక్ష్మన్ కుమార్‌ను ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం వేములవాడకు వెళ్లి మార్యదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.పాత పరిచయాలతో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులును లక్ష్మన్ కుమార్ పలకరించారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కష్టపడి సర్పంచ్ ,ఎంపిటిసి, ఎంపిపి, జడ్పీటీసీ స్థానాలన్నిటిని కైవసం చేసుకోవాలని ఎల్లారెడ్డి పేట కాంగ్రెస్ పార్టీ నాయకులకు లక్ష్మణ్ కుమార్ సూచించారు.లక్ష్మన్ కుమార్‌ను ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాలు కప్పి బూకేలు అందజేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, పడిగేల రవి గుప్తా,మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడ్, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షుడిగా శ్రీపతి బానయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని) జూన్ 16 :** మంథని పట్టణంలో ప్రముఖ క్లబ్ అయిన ఫ్రెండ్స్ క్లబ్ కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీపతి బానయ్య, ఉపాధ్యక్షుడిగా మందల సత్యనారాయణ, కార్యదర్శిగా సువర్ణ గణపతి, సంయుక్త కార్యదర్శులుగా కొమరోజు శ్రీనివాస్, మల్క గోపాల్ రావు, కోశాధికారిగా బిరుదు మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా రావికంటి సతీష్, మెండే రాజయ్య, నరెడ్ల శ్రీనివాస్, ఆకుల రాజబాపు, గట్టు శివశంకర్ లు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గంగాధర్ వ్యవహరించారు. ఫ్రెండ్స్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.

## టియుడబ్ల్యూజే (ఐఏయూ) జిల్లా సహాయ కార్యదర్శిగా జబ్బార్ ఖాన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 16 :** పెద్దపల్లి జిల్లా టి యు డబ్ల్యు జే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శిగా సీనియర్ జర్నలిస్ట్ జబ్బార్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమాన్ మండలం లో 33 సంవత్సరాలుగా వివిధ పత్రికల్లో పని చేశారు. పెద్దపల్లి లో జరిగిన టి యు డబ్ల్యు జే ఎన్నికల్లో జబ్బార్ ఖాన్ ఎన్నికయ్యారు. కాగా ఉమ్మడి జిల్లాలో సుమారు 20కి పైగా యూనియన్ లో సభ్యునిగా కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఎంపిక పట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, రంగు సత్యం, ఈ సర్పంచులు ఆకుల ఓదెలు, బొల్లేపల్లి శంకర్ గౌడ్, తాటికొండ శంకర్, తొగరి అన్నపూర్ణ అశోక్, నాయకులు ఇనగంటి రామారావు, నారగోని సతీష్ గౌడ్, చొక్కా శ్రీనివాస్, వి ఎస్ ఎస్ రాజేష్, ఆడవళ చంద్రయ్య, పిడుగు శంకర్, పిడుగు నరసయ్య, తదితరులు హర్షం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలియజేశారు.

# భూసమస్యల పరిష్కారానికే 'భూభారతి' చట్టం

**-డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** ఎన్నో సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుం దని ఎల్లారెడ్డిపేట డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి లు స్పష్టం చేశారు.సోమవారం ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకు ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతులు ఈ కొత్త చట్టం లోని సెక్షన్లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.పాత చట్టంలోని లోటు పాట్లు,కొత్త చట్టంలోని వెసలు బాట్ల గురించి ఆయన వివరించారు. డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ మాట్లాడుతూ సాదా బైనామా కలిగినటువంటి రైతులు పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.భూ సమస్యలు ఉన్న రైతులు రైతు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రెండు రోజులపాటు భూభారతి సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.భూభారతి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ భాయ్ , వంగ గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు,నాయకులు గుర్రపు రాములు,పద్మారెడ్డి,బందారి బాల్రెడ్డి, అనవేణి రవి యాదవ్,చందు,మెండే శ్రీనివాస్ యాదవ్,మద్దుల శ్రీపాల్ రెడ్డి సాదు సాయి రెడ్డి,మాలోత్ సూర్య నాయక్, రైతులు మద్దుల బాలయ్య మంకెన చంద్రా రెడ్డి,నేవూరి వెంకట నరసింహారెడ్డి రావుల ఎల్లారెడ్డి, బాలయ్య గారి గోపాల్ రెడ్డి, కామారెడ్డి అశోక్,చందనం రవి,కొత్త మల్లయ్య , బీపేట రాజ్ కుమార్,కుమ్మరి రాజేష్, కటుకం రామచంద్రం, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది , వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేహదానాలకు వృద్ధ దంపతుల అంగీకారం

**- వినూత్నంగా వృద్ధ దంపతుల పుట్టిన రోజు వేడుకలు**
**- అభినందించిన ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు**
**- అభినందన పత్రాన్ని అందజేసిన సదాశయ ఫౌండేషన్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 16 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని శారద నగర్ కు చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి లైశెట్టి రాజయ్య-మధురమ్మ వృద్ధ దంపతులు ఆదివారం రాత్రి వినూత్నంగా వారి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.తమ మరణానంతరం దేహాలను మెడికల్ కాలేజీలకు దానం చేస్తామని ఈ సందర్భంగా అంగీకారాన్ని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే,ఆర్టీసీ సంస్థ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ...నాకు మామగారు, నగరంలో అందరికీ ఎల్.రాజయ్యగా సుపరిచితులని, 88 సంవత్సరాల వయసున్న రాజయ్యతో పాటు వారి సతీమణి కూడా దేహాదానం చేస్తామని తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, వీరి నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా, కవిగా, పర్యావరణ ప్రియుడిగా అనేక ఆదర్శవంతమైన సేవనందించిన రాజయ్య, వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తమ దేహాలను దానం చేస్తామని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. పలువురు వక్తలు ఎల్.రాజయ్య సేవలను కొనియాడారు.అనంతరం దంపతులను సోమారపు సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు.దంపతులతో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించారు. దంపతులకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదాన అభినందన పత్రాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కెవెస్ వాసు,జిల్లా మహిళా శాఖ అధ్యక్షురాలు వెల్ది కవిత అనంత రాములు,మగువ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శశికళతోపాటు రాములు, రాజమహేందర్,రాంరెడ్డి,అడ్వకేట్ మధు,రిటైర్డ్ పోలీస్ దేవి లక్ష్మీనరసయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి వెంకన్న, శారద నగర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రతినిధులు సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును వారి కార్యాలయంలో సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ కలిసి పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్రంలో విత్తనాల విషయంలో నాణ్యత పాటించాలని సీడ్ కంపెనీ వారికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మి పూర్ సీడ్ ప్రాసెస్ యూనిట్ మంజూరై చాలా సంవత్సరాలు గడుస్తుందని,సీడ్ ప్రాసెస్ యూనిట్ పాత బకాయిలు మంజూరు చేసి,సీడ్ ప్రాసెస్ యూనిట్ ను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని కోరగా వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## తుమ్మెనాలలో బడిబాట



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 16 :** మండలంలోని తుమ్మెనాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంచే సరఫరా చేయబడిన ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఏకరూప దుస్తులను విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం కు చెందిన కిచెన్ షెడ్ మరమ్మత్తుల కోసం ఇదే పాఠశాలలో చదివిన ఎస్ఎస్సి 2013-14 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 14300 రూపాయలను అందించారు.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఎస్ వేణుమాధవ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశెట్టి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ వేముల లింగన్న మాజీ ఎంపీటీసీలు మల్లేష్ తిరుపతి వార్డు మెంబర్లు, యువకులు 2013-14 ఎస్ఎస్సి మిత్ర బృందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-ప్రజావాణిలో కలెక్టర్కు బాధితుల ఫిర్యాదు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల,జూన్ 16 :** కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన బాధితుడు బోయిని గంగారాం సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. గంగారాంకు అదే గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తితో భూతగాదాల నేపథ్యంలో సుమారు 100 మంది తన ఇంటి పైకి వచ్చి దాడి చేశారని బాధితుడు తెలిపాడు. దాడికి పాల్పడిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగి కావడంతో తమకు ఎక్కడికి వెళ్లిన న్యాయం జరగడం లేదని, కులపెద్దలు కూడా శ్రీనుకే వత్తాసు పలికి తమను అన్యాయంగా కుల బహిష్కరణ చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. కుల బహిష్కరణ చేసి వారిపై, తన ఇంటిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## బ్రిడ్జిని విస్తరించాలని వినతి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూన్ 16 :** మెట్ పల్లి పట్టణంలోని వెల్లుల్ల రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జి, రోడ్డును విస్తరించాలని సోమవారం 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్ జాకీర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా బ్రిడ్జి వద్ద చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, బ్రిడ్జి విస్తరిస్తే ప్రమాదాలను నివారించే అవకాశం ఉందని,ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బ్రిడ్జి, రోడ్డును విస్తరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖయ్యూం, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిఎన్జీవోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** జగిత్యాల జిల్లా కలెక్టర్ గా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బి.సత్యప్రసాద్ ను సోమవారం టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉంచడానికి జిల్లా ఉద్యోగులు ఎల్లవేళలా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులందరి సహకారంతో సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరవేద్దామని, జిల్లాకు మంచి పేరు తీసుకవద్దామని, ఉద్యోగుల సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఒ నాయకులు సాహెద్ బాబు, రవీందర్, సుగుణాకర్, మధుకర్, ప్రమోద్, కిరణ్, నగేష్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు అరుణ, నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసులశాఖ మంత్రిగా నియమితులైన వాకిటి శ్రీహరి బాధ్యతలు స్వీకరించగా, సోమవారం డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి వాకిటి శ్రీహరిని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీహరికి ఎమ్మెల్యే సంజయ్ పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి

**చురకలు విలేకరి, బీర్ పూర్, జూన్ 16 :** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండలం అర్పపెల్లి, బీర్ పూర్ మండలంలోని రేకులపల్లి అంగన్వాడి సెంటర్లలో కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడి స్కూళ్లకు పంపించాలని ప్రీస్కూల్ విద్యా విధానం లో పిల్లలకు 80శాతం వరకు వారి బ్రెయిన్ డెవలప్ అవుతుందనీ తెలియజేశారు. రెండున్నర సంవత్సరానికి అలవాటు చేయాలని మహిళలను కోరారు. సూపర్వైజర్ శైలజ మాట్లాడు



తూ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమయపాలన పాటిస్తూ తల్లుల యొక్క సలహాలను కూడా తీసుకొని వారు అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటిస్తూ ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచుకునేందుకు పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. పూర్వ ప్రాథమిక విద్యలో ఉన్నటువంటి సిలబస్ లో వున్న అంశాల గురించి వివరించారు. ప్రీస్కూల్ గురించి కొద్దిగా తెలుసుకున్న తల్లులందరూ తప్పకుండా అంగన్వాడి సెంటర్లకు పిల్లలందరినీ పంపిస్తామని వాళ్లు తీర్మాణం చేసుకున్నారు. ప్రైవేట్ స్కూల్లో పిల్లలకు చాలా రకాల ఇబ్బందులు అవుతున్నాయని వాళ్ళు చెప్పారు. కొత్తగా నమోదైన పిల్లలకు అందరికీ అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు తల్లులందరూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. సఖి సెంటర్ శారదా మాట్లాడుతూసఖి, 181 గురించి సఖి అందించే ఐదు రకాల సేవలు గురించి వివరించడం జరిగింది. బీర్పూర్ సెక్టార్ సూపర్వైజర్ శైలజ, సారంగాపూర్ సూపర్వైజర్ లతా, సఖి కేంద్రం శారద, ఎంఈఓ నాగభూషణం, స్కూల్ టీచర్స్ హేమలత, రజిత, జనార్ధన్, నారాయణరెడ్డి, అక్షయ్, వివో సభ్యులు, అంగన్వాడీటీచర్స్ రమ, లక్ష్మి, విజయ లక్ష్మి పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక

**-మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు**

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 16 :** సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. సోమవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం, కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే రాయికల్ ప్రభుత్వ పాఠశాల లో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరం లో 138 మందికి కంటి పరీక్షలు చేయగా 56మందిని ఆపరేషన్ కోసం




గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్‌కు వైద్యతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 2836 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు కొమ్ముల ఆది రెడ్డి, కట్కం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్, బెక్కెం తిరుపతి, టెక్నీషియన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, గ్రామీణ వైద్యులు ఆడెపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం

**-రాయికల్‌లో సామూహిక అక్షరాభ్యాసం**

**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 16 :** ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమవుతుందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమంలో భాగంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థులకు స్లేట్లను పంపిణీ చేసి సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం సుశిక్షితులైన ఉపాధ్యాయులను కేటాయించిందని సూచించారు. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సర్కారు బడిలోనే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, ప్రధాన



కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు, కట్కాం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్, బెక్కెం తిరుపతి, ప్రధానోపాధ్యాయులు గట్టు రమేష్, ఉపాధ్యాయులు లక్కడి రాజారెడ్డి, వేల్పుల గంగరాజాం, పుర్రె శ్రీనివాస్, రవీందర్, స్వరరూప తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అందజేత

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ జూన్ 16 :**

తిమ్మాపూర్ మండలం అలుగునూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన ఎస్ఎస్ సి 2007- 08 బ్యాచ్ పూర్వ విద్యార్థిని కళ్యాణి ఇటీవల మృతి చెందగా, మిత్రులందరూ కలిసి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసారు. ఆపద సమయంలో మిత్రులను ఆదుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాండ్ల ప్రవీణ్, దాసం అనిల్, తొర్తి అనిల్, పోలవేణి సురేందర్, పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల అందజేత




**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 16 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు మండల అధ్యక్షులు తాటిపర్తి శైలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యకమంలో స్థానిక ఎమ్మార్వో ఎడ్ల అనిల్ కుమార్, ఎంపీడీఓ యు. నరేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండేటి గోపిక రెడ్డి హౌసింగ్ ఏఈ గౌతమి, సహకర సంఘము అధ్యక్షులు గూడ రాంరెడ్డి , మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ప్రముఖ వైద్యులు గురవ రెడ్డి, వైస్ ఛైర్మన్ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరక్టర్ లు, మాజీ ఉప సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 16 :** రైతు బంధు నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డికి రైతు ప్రజాసంఘాల సమాఖ్య దన్యవాదాలు పోలాడి రామారావు ఎకరాలతో కట్ ఆఫ్ సంబంధం లేకుండా రైతులు సాగు చేసిన అన్ని ఎకరాలకు ప్రస్తుత ఖరీఫ్ పంటకు ఎకరాకు 6 వేలు చొప్పున సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి రైతు బందు నిధులు విడుదల చేయడం పట్ల రైతు ప్రజాసంఘాల సమాఖ్య తరపున దన్యవాదాలు తెలుపుతున్నట్లు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు ప్రకటించారు. ప్రస్తుత ఖరీఫ్ పంట సాగు ప్రారంభించిన రాష్ట్ర వ్యాప్త అన్నదాతలకు ఈ పంట బెట్టుబడి సహాయం ఎంతో ఉపకరిస్తుందని పోలాడి రామారావు పేర్కొన్నారు. అన్నదాతలకు అన్ని రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు గతం లో లాగా సబ్సిడీ పై సకాలంలో అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## షార్జాలో కరీంనగర్ వాసి మృతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 16 :** కరీంనగర్ పట్టణంలోని కశ్మీర్ గడ్డకు చెందిన ఖాజా మెహరాజ్ (46) అనే వ్యక్తి ఆదివారం రాత్రి గల్ఫ్ దేశం షార్జా లో మృతి చెందాడు. మెహరాజ్ ఖాజా గత 8 సంవత్సరాలుగా షార్జా లో ఉంటూ అల్ ఖైరిన్ బాయ్స్ పాఠశాలలో ప్రొఫెసర్గా ఉంటూ విద్యార్థులకు విద్యను బోధించుచున్నాడు. ఆదివారం రోజున ఆయన కుటుంబ సభ్యులు కరీం నగర్ నుండి ఫోన్ చేసిన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో అక్కడే ఉన్న వారి బంధువులను ఆయన నివాసం ఉంటున్న రూముకు వెళ్లి చూడగా లోని నుండి తలుపు గడియ వేసి ఉంది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు తలుపు తీసి చూడగా మంచంపై ఖాజా మెహరాజ్ విగత జీవిగా పడి ఉన్నాడు. కాగా ఆయన గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. సోమవారం షార్జాలో పోస్టుమార్టం అనంతరం ఆ మృతదేహాన్ని ఇండియాకు తరలించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని మెహరాజ్ మృతదేహాన్ని వెంటనే భారతదేశానికి తరలించేందుకు కృషి చేయాలని ఆయన కుటుంబ సభ్యులు కోరుకుంటున్నారు. మహారాజ్ మృతదేహం కొరకు కుటుంబ సభ్యులు కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. మృతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయండి

**-దుర్గం విశ్వనాథ్ పెద్దపల్లి జిల్లా జేపీసీ కో చైర్మన్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 16 :** విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సమస్య సాధన కొరకు ఈనెల 18వ తేదీన జరుగనున్న చలో హైదరాబాద్ బహిరంగ సభకు పెద్దపల్లి జిల్లా లోని , ట్రాన్స్కో, ఎన్ పి డి సి ఎల్ ,జెన్కో ఆర్టిజన్ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టి వి ఏసి పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భం గా దుర్గం విశ్వనాథ్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలు బట్టి కన్వర్షన్ చేయాలని జేపీసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహి స్తున్న ప్రభుత్వము గాని,యాజమాన్యం పట్టించుకోక పోవడం వల్ల ఆర్టిజన్ కార్మికులు కుటుంబసభ్యులతో కలిసి బహిరంగ సభనిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ చేయాలని గత ఎనిమిది నెలల నుంచి అనేక పోరా టాలు చేపడుతూ వస్తున్న ప్రభుత్వం, యాజమాన్యం స్పందించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె చేయడం అని వార్యంగా మారిందన్నారు.ఈ నెల 18న ఆర్టిజన్ కన్వర్షన్ కోసం కుటుంబ సభ్యులతో కలసి చేపడుతున్న బహిరంగ సభా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.విద్యుత్ సంస్థలో పనిచేసినటువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని, విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్, జేఎల్ఎం,జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డేనేట్ పోస్టులని ఇవ్వాలని అనేక దపాలుగా పోరాటాలు నిర్వహిస్తూనాము గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్యమంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది, 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్క రించాలని కోరారు.18వ తేదీన హైదరా బాదులో ఆర్టిజన్స్ కుటుంబాలతో బహి రంగ సభ నిర్వహించడం జరుగుతుంది అయినా కూడా ఈ సమస్యను పరిష్క రించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వ ర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం,మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని కోరారు.

# సెంటినరీ కాలనీలో సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభించాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 16 :** పారిశ్రామిక ప్రాంతమైన రామగిరి కాలనీ సెంటినరీ కాలనీలో సింగరేణి యాజమాన్యం సిబిఎస్ఇ ప్రారంభించాలని బిజెపి సీనియర్ నాయకులు ములుమూరు శ్రీనివాస్ సింగరేణి సి& ఎండి నీ కోరారు.ఈ మేరకు సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్జి 3 పరిధిలోని కార్మికుల,వారి పిల్లాకు సెంటనరీ కాలనీ సరైన వైద్యం , విద్యా అందటం లేదని, సింగరేణి సి అండ్ ఎండి సందర్శించాలని,వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బిజెపి సినియార్ నాయకులు ముల్మురి శ్రీ నివాస్ డిమాండ్ చేశారు. మండలం సెంటినరీ కాలనిలో అయిన మాట్లా డుతూ సెంటనరీ కాలనీలోని కార్మిక కుటుంబాలకు సరైన విద్య వైద్యం అందగా ఇబ్బంది పడుతున్నారు. అయినప్పటికీ అదికారులు పట్టించు కోవటం లేదని విమర్శించారు. సింగరేణి అధికారులు 8వ కాలనీ లో



సీబీఎస్ఈ స్కూల్ ఏర్పాటు చేయగా ఆర్జీ 3 లో ఎందుకు చేయటం లేదని , ఆగ్రహం వ్యక్తంచేశారు. 3700 మంది కార్మికులు పనిచేస్తుంటే వారి పిల్లల భవిష్యత్తు కోసం మంచి విద్యాసంస్థ ఏర్పాటు చేయటంలో అదికారులు విఫలం అయ్యారాని స్కూలు ప్రైవేటు సంస్థకు అప్పుజెప్పి కార్మిక కుటుంబాల పిల్లల దగ్గర వేల ఫీజులు దోచుకుం టున్న పట్టించుకోకా సౌంద్యం చూస్తు న్నారని, కొందరు సింగరేణి అధికారులు ప్ర ఐటి వెట్ విద్యాసంస్థతోలోపాకారి ఒప్పందం చేసుకొని,పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పుడుతూన్నరని, విమర్శిం చారు. సింగరేణి కార్మికుడు కాంట్రాక్టర్లు తప్పు చేస్తే చార్ సీట్ ఇస్తారు కాంట్రాక్ట ర్ను బ్లాక్ లిస్టు వేస్తారు.మరి 20 సంవత్సరాలుగా ప్రైవేట్ విద్యా సంస్థ లో కార్మిక పిల్లలను దోచుకుంటే ఎందుకు పట్టించుకోవడం లేదాని, సింగరేణి అధికారులు ఇప్పటికైనా సెంటనరీ కాలనీలో నడుస్తున్న స్కూలు ను సీ బీ ఎస్ ఇ ఏర్పాటు చేయాలని, సింగరేణి యాజమాన్యం కార్మికుల పిల్లలకు మంచి విద్యను అందించాలని, బిజెపి పక్షాన డిమాండ్ చేస్తూ ఉన్నాం సింగరేణి అధికారులు అవినీతికి పాల్పడడం వల్లే ఫీజుకు తీసుకున్న యాజమాన్యం స్కూల్ యాజమాన్యం పైన ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని, ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుం డానే సరైన ఫ్యాన్లు టాయి లెట్స్ గ్రౌండ్ చుట్టూ కాంపౌండ్ ఏర్పా టు చేయకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు సింగరేణి అధికారులకు ఇదంతా తెలిసి కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అట్టి యజమాన్యం ఇస్తున్నారని, నజరా నకు కక్కుర్తి పడి స్కూలు విషయంలో పట్టించుకోవడంలేదని,సింగరేణి సి అండ్ ఎండి సెంటినరీ కాలనీలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సందర్శించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ మరియు బిజెపి నాయకుడు మెరుగు శ్రీకాంత్ నాగరాజు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఒక మార్పు - అభివృద్ధికి మలుపు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్,16 :** 100 రోజుల ప్రణాళికలో భాగంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ పట్టణంలోని 17,18 మరియు 26 వ వార్డులో వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధుల రాకుండా దోమల నివారణ కొరకు మురికి కాల్వల పై స్ప్రే చేయడాన్ని, వార్డులలో ఖాళీ ఉన్న కుండీలలో నిల్వ ఉన్న నీరును తొలగించటాన్ని టైర్ పంచర్ల దుకాణాలలో టైర్లలో ఉన్న నీటిని తొలగించడాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ దోమల బెడదను నివారించేందుకు ప్రజల సహకారం అత్యవసరం అని తెలిపినారు మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టదంలోని పలు వార్డులలో తనిఖీలు నిర్వహించిన సందర్భముగా అనేక ఇళ్ల వద్ద పూల కుండీలు పాత టైర్లు కొబ్బరి చిప్పలు నీటి కుండీలు వాటిలో నీరు నిలిచిపోయి దోమల లార్వా వృద్ధికి అనుకూలమైన వాతావరణం నెలకొందని ఆయన గుర్తించారు కూలర్లు కుండీలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి కుండీలలో నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తీసివేయాలి మీ ఇంటిలో ఉండే టైర్లలో కూలర్లలో నీటి తొట్టెలలో డ్రమ్ములలో పూల కుండీలలో నీరు నిలవకుండా శుభ్రం చేసుకోవాలి.మీ పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సంక్రమించే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, మెప్మా సిబ్బంది, వార్డు ప్రజలు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పేదప్రజల సొంతింటి కల సాకారం



**-ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన జువ్వాడి నర్సింగరావు**

**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జూన్ 16 :** మెట్ పల్లి మండలంలోని వేంపేట గ్రామ ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలను సోమవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు స్థానిక నాయకులతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి మండలంలోని ఆయా గ్రామాల లబ్ధిదారులకు 336 ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదప్రజల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదప్రజల సొంతింటి కల సహకారం అయిందనీ లబ్ధిదారులు ప్రతిఒక్కరు ఇంటి నిర్మాణాలు చెప్పటాలని త్వరగా పూర్తి చేసిన వారికి రూ10116 బహుమతిగా అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్ర మంలో బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,తీపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జేపీటీసీలు ఆకుల లింగారెడ్డి, కాటిపల్లీ రాధ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీలు భూలక్ష్మి,నీల,అంజయ్య,మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు,నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 60 డివిజన్‌లుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన



**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పునర్విభజన పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (రామగుండం), జూన్ 16 :** 60 డివిజన్ లుగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ పునర్విభజన పై జిల్లా కలెక్టర్‌కోయ శ్రీ హర్ష రామగుండం మున్సిపల్ కార్యాల యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం ఇన్చార్జి కమిష నర్ అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం కార్పొరేషన్ లో లింగాపుర్, వెంకటరావు నగర్, ఎఫ్.సి. ఐ .ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలు విలీనమైన నేపథ్యంలో 50 డివిజన్ లు ఉన్న కార్పొరేషన్ ను 60 డివిజన్ లుగా పునర్విభజన చేయాలని సిడిఎంఏ సూచించిందని అన్నారు. 60 డివిజన్ లుగా రామగుండం కార్పొరేషన్ పునర్విభజన డ్రాఫ్ట్ ను కలెక్టర్ పరిశీ లించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటి ప్లానర్ శ్రీహరి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్,రెవెన్యూ అధికారి ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్‌రావు, సంబం ధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.